## ౩. నేడు మనదేశం ఎదుర్కొంటున్న సవాళ్ళు

1. 2001 లెక్కల ప్రకారం భారత అక్షరాస్యతరేటు **65.38** శాతం. (2011 ప్రకారం 74.04%)
2. 2001 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతరేటు **61.11** శాతం. (2011 ప్రకారం 67.77 %)
3. 1991 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యశాతం **45** శాతం.
4. 1991 ప్రకారం మనదేశ అక్షరాస్యత **52** శాతం.
5. **కేరళ** రాష్ట్రం 90% అక్షరాస్యతతో దేశంలో మొదటి స్థానంలో ఉంది.
6. స్త్రీలలో అక్షరాస్యత అతి తక్కువగా గల రాష్ట్రం **రాజస్థాన్.**
7. **బీహార్** రాష్ట్రం అక్షరాస్యతలో చిట్ట చివరి స్థానంలో ఉంది.
8. చిన్నపిల్లలచేత కష్టమైన పనులను చేయించరాదని **1938** చట్టం తెలిపింది.
9. **1947**లో భారతదేశం **మత** ప్రాతిపదికగా విభజింపబడింది.
10. **1948 కర్మాగార చట్టము** కర్మాగారాలలో పిల్లలచే పనిచేయించడాన్ని నిషేధించింది.
11. పౌరహక్కుల పరిరక్షణ చట్టము చేయబడిన సంవత్సరం **1955.**
12. వరకట్ననిషేధ చట్టం చేసిన సంవత్సరం **1961.**
13. జాతీయ బాలల విధానము ప్రకటించిన సంవత్సరం **1974.**
14. జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించిన సంవత్సరం **1986.**
15. జాతీయ అక్షరాస్యత ప్రచార దళాన్ని(మిషన్) స్థాపించిన సంవత్సరం **1988.**
16. అందరికీ విద్య కార్యక్రమం ప్రకటించబడ్డ సంవత్సరం **1990.**
17. నిర్బంధ ప్రాథమిక విద్య **ఆదేశ సూత్రాలలో** కలదు.
18. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం **పొట్టి శ్రీరాములు** ప్రాణాలు అర్పించాడు.
19. **భాషా** ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగింది.
20. భాషా ప్రాతిపదికపై ఏర్పడ్డ మొదటి రాష్ట్రం **ఆంధ్రరాష్ట్రం.**
21. ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిన తేది **1–10–1953.**
22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగిన తేది **1–11–1956.**
23. మన దేశంలో శ్రమ విభజనతో పాటు శ్రామికుల విభజన కలదని చెప్పిన వారు **అంబేద్కర్.**
24. దేశం మొత్తం జనాభాలో షెడ్యూల్డు కులాల శాతము **18%.**
25. సామాజిక దురాచారాలు**వరకట్నం, అంటరానితనం, స్త్రీఅసమానత్వం.**
26. రాజ్యాంగములోని **17 వ** ఆర్టికల్ ప్రకారం అంటరానితనం నేరం.
27. రాజ్యాంగములో **21**వ ఆర్టికల్ జీవించే హక్కు ను ప్రసాదించింది.
28. రాజ్యాంగములో **24** వ అధికరణం చిన్నపిల్లలను కఠినమైన పనుల నుంచి దూరం చేయమని చెప్పింది.
29. అల్పసంఖ్యాక వర్గాల వారికి రక్షణ కల్పించే ఆర్టికల్ **29.**
30. అల్ప సంఖ్యాక వర్గాల మత ప్రచార హక్కు **30** వ అధినియమమం కల్పిస్తోంది.
31. బాలికల కనీస వివాహ వయస్సు **18** సంవత్సర్సములు.
32. అకారణంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయడానికి కల్పించిన రిట్ **హెబియస్ కార్పస్.**
33. భూమి పుత్రులు అనే భావన **ప్రాంతీయతత్వం**ను తెలుపును.
34 ఉప ప్రాంతీయతత్వానికి **రాయలసీమ, కోస్తా, తెలంగాణాల**ను ఉదాహరణలుగా చెప్పవచ్చు.
35. ఏక పౌరసత్వం గల దేశానికి ఉదాహరణ **భారతదేశం.**
36. ద్వి పౌరసత్వం గల దేశానికి ఉదాహరణ **అమెరికా.**
37. మాదక పదార్థములు **చరస్, గంజాయి, కొకైన్, హెరాయిన్.**
38. సమాజ వ్యతిరేక కార్యకలాపమునకు ఉదాహరణ **లంచగొండితనము.**
39. పౌర హక్కులలో అతి ముఖ్యమైనది **జీవించే హక్కు.**
40. నల్లధనం అనగా **లెక్కలలో చూపనిధనం.**
41. మన ముందున్న సవాళ్ళు **నిరక్షరాస్యత, మతతత్వం, ప్రాంతీయతత్వం, కులతత్వం, స్త్రీ అసమానత,** బాలల **రక్షణ.**



**B. R. అంబేద్కర్**



**అంటరాని తనం –ఇది నేరం**



**అక్షరాస్యత**



**విద్యార్థులు**



**ఎన్నికలలో అనుచిత ప్రవర్తనలు**



**మమతా బెనర్జీ**
**తృణమూల్ కాంగ్రెస్**

**1. సార్వత్రిక ప్రాథమిక విద్యాలక్ష్యాన్ని సాధించుటకు/ నిరక్షరాస్యతా నిర్మూలనకు చేయవలసిన కృషి ఏమిటి?**

**జ. సార్వత్రిక ప్రాథమిక విద్యాలక్ష్యం:–** భారతదేశ సంపూర్ణ అభివృద్ధికి సార్వత్రిక ప్రాథమిక విద్య అత్యవసరం.

**సార్వత్రిక ప్రాథమిక విద్యాలక్ష్యాన్ని సాధించుటకు తీసుకోవాల్సిన చర్యలు:**

1. **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యత:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సార్వత్రిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
2. **నిర్బంధ ప్రాథమిక విద్య:** 14 సంవత్సరముల లోపు బాలబాలికలందరికి నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి.
3. **డ్రాపౌట్స్‌ను నిరోధించడం :** మధ్యలో చదువు మానివేసిన వారిని తిరిగి పాఠశాలకు వచ్చేటట్లు చేయాలి.
4. **నిలుపుదల పద్ధతిని తొలగించాలి:** విద్యార్థి ఒక విద్యా సంవత్సరం కోల్పోయే డిటెన్షన్ పద్ధతికి ప్రత్యామ్నాయం ప్రవేశ పెట్టాలి.
5. **పాఠశాలల కొరత లేకుండా చూడడం :** వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలను నెలకొల్పాలి.
6. **మౌళిక సదుపాయాలు కల్పించడం:** మౌళిక సదుపాయాలను ప్రతి పాఠశాలయందు సమకూర్చాలి.
7. **ఆకర్షణీయమైన వాతావరణమును కల్పించడం:** పాఠశాలల సామర్థ్యాన్ని, భోధనా నాణ్యతను పెంచి ఆకర్షణీయమైన వాతావరణమును కల్పించాలి.
8. **పేద విద్యార్థులకు చేయూత:** చదువు, పుస్తకాలు ఆర్థికభారం కాకుండా ఉచిత పుస్తకాలు, ఉచిత విద్య అందించాలి.
9. **తల్లిదండ్రులలో చైతన్యం:** పిల్లల్ని పాఠశాలలకు పంపే విధంగా తల్లితండ్రుల యందు చైతన్యాన్ని పెంచాలి.
10. **సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమం :** దేశవ్యాప్తంగా సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమాన్ని చేపట్టాలి.



నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య



డ్రాపౌట్స్‌ను నిరోధించడం



మౌళిక సదుపాయాలు కల్పించడం

**2. షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు తెగల స్థితిగతులను మెరుగుపరచటానికి తీసుకోవాల్సిన చర్యలేవి?**

**జ. షెడ్యూల్డు జాతులు, తెగల వారి స్థితిగతులను మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలు:**

1. భూ సంస్కరణల ద్వారా కౌలుదారీ చట్టాలను రూపొందించి అమలుచేయాలి.
2. గిరిజనులకు గల భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి.
3. దేశాభివృద్ధిలో ఈ జాతులు, తెగల ప్రజలను భాగస్వాములను చేయాలి.
4. వీరి సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడే విద్యాకార్యక్రమాన్ని అమలు చేయాలి.
5. వీరి కోసం విద్యా సంస్థల్లో, ఉపాధి కల్పనలో రిజర్వేషన్ సౌకర్యాలను ఖచ్చితంగా అమలుచేయాలి.
6. హాస్టల్ సదుపాయాలు, ఉచిత పుస్తకాలు, దుస్తులు మొదలగునవి సమకూర్చాలి.
7. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో కూడా వీరికి తగినంత అవకాశాలు కల్పించాలి.
8. వీరి అభివృద్ధిని నిరోధించి, వీరియెడ హీనంగా ప్రవర్తించే వారిని కఠినంగా శిక్షించాలి.



పేద విద్యార్థులకు చేయూత



విద్యార్థులు

**3. ప్రాంతీయ తత్వం అనగానేమి ?**

**జ. ప్రాంతీయ తత్వం**

1. ఒక ప్రత్యేక ప్రాంతం తన భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, ఆర్థికాంశాలు, జీవన విధానాలను పరిరక్షించుకోవాలనే కోరికే ప్రాంతీయతత్వం.
2. ఒక ప్రత్యేక ప్రాంతం ఈ విధంగా తన ఉనికిని నిలుపుకోవాలనే ఆకాంక్ష జాతీయతత్వానికి అవరోధమవుతుంది.
3. సాంస్కృతిక, భాషా పరమైన వైవిధ్యతలే ప్రాంతీయతత్వానికి మూలం.
4. ఇతరుల నుండి వేరు అనే భావనే ప్రాంతీయతత్వానికి ప్రేరణ కల్గిస్తుంది.



**అక్షరాస్యతా కార్యక్రమము**

**4. లంచగొండితనము అనగానేమి?**

**జ. లంచగొండితనము**

1. చట్టబద్ధం కాని విధానాల ద్వారా ధనాన్ని సంపాదించడమే లంచగొండితనం.
2. ఇది భారీ మొత్తంలో జరిగితే స్కామ్‌గా పిలవబడుతుంది.
3. 1988లో లంచగొండితన నిరోధక చట్టం చేయబడింది.
4. పరిపాలనలో జవాబుదారీతనం పారదర్శకత ఉంటే లంచగొండితనాన్ని అరికట్టవచ్చు.
5. ఇటీవలే అన్నాహజారే వంటి సంఘ సేవకులు దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు.



**Peace in society**

**5. మనదేశంలో స్త్రీల భవిష్యత్ చిత్రాన్ని వివరించండి?**

**జ. మనదేశంలో స్త్రీల భవిష్యత్ చిత్రం:**

1. సమాజ పురోభివృద్ధిలో స్త్రీల పాత్ర గణనీయమైనది.
2. స్త్రీలు ఈనాడు రక్షణ మరియు విముక్తిని కోరుకుంటున్నారు.
3. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నది.
4. వారిలోని విద్యావంతులు పురుషులతో పోటీపడుతున్నారు.
5. వివిధ రంగాల్లో ప్రవేశిస్తున్నారు.
6. ప్రజా ప్రతినిధులుగా, పాలనాధికారులుగా, సైనికులుగా, ఉపాధ్యాయులుగా రాణిస్తున్నారు.
7. స్వతంత్ర్యంగా ఆలోచించగలుగుతున్నారు.
8. లోక్‌సభలో 1/3 వ వంతు సీట్లు కేటాయించాలనే మహిళాబిల్లు ప్రతిపాదన ఉంది.
9. భవిష్యత్తులో స్త్రీలు, పురుషులకు ఏమాత్రం తీసిపోరు.



**షీలా దీక్షిత్**



**సాంప్రదాయ భారత స్త్రీ**

**6. పిల్లల హక్కులేవి?**

**జ. పిల్లల హక్కులు**

1. జీవించే హక్కు.
2. రక్షణ హక్కు.
3. అభివృద్ధి హక్కు.
4. భాగస్వామ్యహక్కు.



**వెనుకబడిన తరగతులు**

**1. జీవించే హక్కు:**- ఆరోగ్యం, పౌష్టికాహారం, తగిన జీవన ప్రమాణం పొందే హక్కు.

**2. రక్షణ హక్కు:**- క్రూరత్వం నుండి, పేధింపుల నుండి రక్షణ పొందే హక్కు.

**3. అభివృద్ధి హక్కు:**- విద్య, శిశుపోషణ, సామాజిక భద్రత, విరామం, ఆట పాటలు, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే, ఆనందించే హక్కు.

**4. భాగస్వామ్యహక్కు:**- భావప్రకటనా స్వాతంత్ర్యం, సంచార హక్కు, సమాచారం పొందేహక్కు, మతహక్కు, ఆలోచనా హక్కు.



**ఇందిరా గాంధీ**

**7. బాలల సంక్షేమం కోసం చేసిన చట్టాలు, వారి హక్కులు, సంక్షేమ చర్యల గూర్చి వ్రాయండి?**

**జ. అ. బాలల సంక్షేమం కోసం చేసిన చట్టాలు:**

**1. 1933 బాలల చట్టం:**
బాలలను శ్రమ దోపిడీ నుండి రక్షించడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయటం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.

**2. 1938 ఉద్యోగ కల్పనా చట్టం:**
కఠినమైన పనుల్లో పిల్లల్ని వినియోగించరాదని ఈ చట్టం చెబుతుంది.

**3. 1948 కర్మాగారాల చట్టం:**
కర్మాగారాల్లో పిల్లలతో పని చేయించరాదని ఈ చట్టం చెబుతుంది.



**జయలలిత**

**ఆ) బాలల సంక్షేమ చర్యలు /ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు:**

1. రాజ్యాగంలోని 24 వ నిబంధన ప్రకారం గనుల్లో, కర్మాగారాల్లో బాలలను పనులకోసం వినియోగించకూడదు.
2. 1974 జాతీయ బాలల విధానం వారికి కావలసిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నది.
3. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం చిన్న వయస్సు పిల్లల్ని పేధించరాదు.
4. పిల్లలతో పని చేయించరాదు.
5. పిల్లల్ని స్వేచ్ఛగా, ఆరోగ్యంగా జీవించే అవకాశాన్ని కల్పించాలి.
6. పిల్లలను కాపాడి వారిని శ్రమ దోపిడీ నుండి రక్షించాలి.



**మీరా కుమార్**



**సునీతా విలియమ్స్**



**కల్పనా చావ్లా**



**ప్రతిభా పాటిల్**



**కిరణ్ బేడి**



**సోనియా గాంధీ**

**8. హెబియస్ కార్పస్ రిట్ అనగానేమి ?**

**జ. హెబియస్ కార్పస్ రిట్**

1. అకారణముగా అరెస్టు చేసిన వారిని విడుదలచేయటానికి రాజ్యాంగం కల్పించిన అవకాశమే హెబియస్ కార్పస్.
2. దీని ప్రకారము అరెస్టు చేసిన వారిని 24 గంటల లోపు కోర్టులో హాజరు పరచాలి.



ప్రమాద కరమైన పనులలో బాలలు

**9. స్వేచ్ఛా హక్కులోని ఆరు ప్రధాన హక్కులు ఏవి?**

**జ. స్వేచ్ఛా హక్కులోని ఆరు ప్రధాన హక్కులు**

1. భావ ప్రకటనా హక్కు.
2. శాంతి యుతంగా సమావేశమయ్యే హక్కు.
3. సంఘాలను ఏర్పరచుకొనే హక్కు.
4. దేశంలోని ఏ ప్రాంతాన్నైనా దర్శించే హక్కు.
5. దేశంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు.
6. ఏదైనా ఉద్యోగం, ఉపాధి పొందే హక్కు.




**10. ప్రాథమిక విద్యాదశలో బడివదిలి వెళ్ళే వారిలో బాలికలే అధికం ఎందుకు?**

**S.C., S.T., B.C.,** వర్గాలలో గ్రామీణ ప్రాంతాలలో బాలికల్లో అధికంగా మధ్యలో బడి వదలివెళుతున్నారు.

దీనికి కారణాలు:– 1. ఇంటి పని 2. చిన్నపిల్లల సంరక్షణ.
3. సామాజిక మూఢాచారాలు.
4. విద్యావకాశాల కల్పనలో వివక్ష.
5. బాల్య వివాహాలు.



బాల కార్మికులు

**11. మత తత్వం అనగానేమి? మతతత్వాన్ని నిరోధించే మార్గాలు ఏవి?**

జ. 1. మత తత్వం అనేది ఒక సంకుచిత భావన.
2. ఇది భారతీయుల లౌకిక జీవన విధానానికి నేటికీ ప్రధాన అవరోధంగా ఉంది.
3. కొన్ని మత వర్గాలు, ఇతర మత వర్గాల వారిని అనుమానిస్తున్నాయి, అసహ్యించుకొంటున్నాయి.
4. ఈవిధమైన సంకుచితతత్వం మతతత్వానికి దారి తీస్తుంది.

**మతతత్వాన్ని నిరోధించే మార్గాలు:–**

1. మతంతో నిమిత్తంలేకుండా మనమంతా భారతీయులం అనే సోదర భావాన్ని పెంపొందించు కోవాలి.
2. మత విశ్వాసాలు వ్యక్తిగత జీవితానికి పరిమితం చేయాలి.
3. ప్రసార సాధనాలు, రాజకీయ నాయకులు మత సామరస్యానికి కృషి చేయాలి.
4. అన్ని మతాల వారికీ రక్షణ దళాలలో ప్రవేశం కల్పించాలి.
5. మత ఉద్రిక్తతలు రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి.
6. ఉద్రిక్తతలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి.
7. మైనారిటీ మత వర్గాల సంక్షేమం కోసం మైనారిటీ కమీషన్‌ను పటిష్ఠపరచాలి.
8. ఎన్నికలలో మత చిహ్నాలనూ, మత ప్రాతిపదికపై ఓట్లు అభ్యర్థించడాన్ని నిషేదించాలి.



జీవించే హక్కు



భాగస్వామ్య హక్కు

**12. కులతత్వం అనగానేమి? కులతత్వాన్ని నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏవి?**

జ. నిమ్నకులాల వారికన్న తాము అధికులమనే భావనయే కులతత్వం.

**కులతత్వం నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలు:**

1. S.C., S.T., B.C.,ల ఔన్నత్యానికి కృషి చేయాలి.
2. కుల భేదాలను కుల పెద్దలు గ్రామీణులు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి.
3. అస్పృశ్యతను రూపుమాపాలి.
4. స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు కులతత్వాన్ని నిర్మూలించుటకు కృషి చేయాలి.
5. కులాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి.
6. కులం పేరిట ఓట్లను అభ్యర్థించరాదు.
7. కులాల పేరిట గ్రామాల పేర్లు, వీధుల పేర్లు ఉండరాదు.
8. కులాలు అన్నీ సమానమేనని ప్రజలందరూ సోదరభావంతో వ్యవహరించాలి.



అభివృద్ధి హక్కు

**13. జీవించే హక్కు అనగానేమి?**

1. రాజ్యాంగంలో పేర్కొన్న పౌరహక్కులలో జీవించే హక్కు ప్రధానమైనది.
2. జీవించే హక్కు గూర్చి రాజ్యాంగంలో 21వ ఆర్టికల్ తెలుపుతుంది.
3. అమలులో ఉన్న చట్టాలద్వారా రక్షణ పొంది, స్వేచ్ఛగా జీవించే హక్కును 21వ ఆర్టికల్ చెబుతుంది.
4. పేదవారికి ఉచిత న్యాయ సహాయాన్ని కల్పించాలి.



రక్షణ హక్కు

K S BOOKS BY K SURESH - 9441775926